INDIAN HISTORY

ఆధునిక భారతదేశ చరిత్ర

Syllabus

1) యూరోపియన్లరాక.
2) భారతదేశ ఆక్రమణ
3) సాంఘిక, సాంస్కృతిక పునరుజ్జీవన యుగం
4) మెత, గిరిజన, రైతు ఉద్యమాలు
5) 1857 తిరుగుబాటు.
6) జాతీయ ఉద్యమము. → A) మితవాదులు
   B) అతివాదులు
   C) విప్లవాత్మక పోరాటాలు
   D) వామపక్షాలు.
   E) గాంధీయుగం.
7) గవర్నర్ జనరల్ల యుగం.
8) INC సమావేశాలు (INDIAN NATIONAL CONGRESS)
9) కమిటీలు.

www.manabadi.com

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

ప్రాచీన భారతదేశ చరిత్ర

1) సింధూ నాగరికత క్రీ.పూ 2500 - క్రీ.పూ 1750

2. వేదకాలం/ఆర్యులు 1500 - 600 BC

3) జ్ఞానోదయ యుగం క్రీ.పూ 6వ శతాబ్దం { మహావీర అభివృద్ధి - 62 మతాలు ఖండించడం
బుద్ధుని అభివృద్ధి - 16 మహాజనపదాలు

4. మౌర్యులు క్రీ.పూ 321 - 185

5) మధ్య అనంతర యుగం / క్రీ.పూ 2వ శతాబ్దం - క్రీ.శ 3వ శ.
గుప్తుల పూర్వయుగం

6. గుప్తులు

7. హర్ష వర్ధనుడు. → Transition period { NI - 750 - 1200
S.I - 550 - 1200

మధ్యయుగ భారతదేశ చరిత్ర.

1. ముస్లిం దండయాత్ర

2. ఢిల్లీ సుల్తానులు 1206 - 1526

3. భక్తి, సూఫీ ఉద్యమం.

4) విజయనగర, బహమనీ

5) మొగలులు - 1526 - 1707

6) శివాజీ / సిక్కులు

www.manabadi.com

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

యూరోపియన్ల రాక

→ యూరోపియన్లు ప్రధానంగా వివిధ వస్తువుల కొరకు (ముఖ్యంగా సుగంధ ద్రవ్యాలు, సిల్క్) భారతదేశం - తో వర్తకం చేసారు.

- ఈ వర్తకం కొరకు మూడు మార్గాలను ఉపయోగించే వారు. అవి

1) యూరప్ – కాన్‌స్టాంటినోపుల్(టర్కీలోని ఇస్తాంబుల్) – మధ్యఆసియా – భారత్

2) యూరప్ – మధ్యధరాసముద్రం – పశ్చిమ ఆసియా – మధ్యఆసియా – భారత్

3) యూరప్ – మధ్యధరాసముద్రం – ఆఫ్రికా – ఎర్రసముద్రం – పశ్చిమఆసియా – మధ్యఆసియా – భారత్

→ పై మూడు మార్గాలలో మొదటి మార్గము అతిముఖ్యమైనది

– 1453లో టర్కీరాజు రెండవ మహమ్మద్ కాన్‌స్టాంటినోపుల్‌ను ఆక్రమించి ఈ మార్గం గుండా యూరోపియన్లు భారతదేశంలో లేదా తూర్పు దేశాలలో వర్తకం చేయరాదని ఆజ్ఞలు విధించాడు.

→ దీనితో భారతదేశంలో చేరుటకు ఒక సముద్ర మార్గమును కనుగొనుటకు యూరోపియన్లు నిర్ణయించారు.

→ యూరప్‌లో సముద్రయానము / నౌకాయానమును ప్రోత్సహించిన మొట్టమొదటి వ్యక్తి – హెన్రీ (స్పెయిన్-పోర్చుగల్ రాజు)

→ హెన్రీ జిబ్రాల్టర్ జలసంధిని దాటి ఉత్తర ఆఫ్రికాలోని మొరాకో చేరుకొని అక్కడ సురక్షితముగా స్పెయిన్‌కు చేరుకున్నాడు. నావికుల శిక్షణా కొరకు అనేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసాడు. అందువల్లనే ఇతనికి హెన్రీ - 'ద నావిగేటర్' అనే బిరుదు ఇవ్వబడినది.

→ బార్తొలోమియో డయాజ్ భారతదేశమునకు ఒక సముద్ర మార్గమును కనుగొనుటకు బయలుదేరి ఆఫ్రికా దక్షిణ ప్రాంతమునకు చేరుకున్నాడు. కానీ అక్కడి వాతావరణం సరిగా లేకపోవుటచే అతను ప్రయాణాన్ని కొనసాగించలేకపోయాడు. అతను యూరప్‌కు పయనిస్తూ ఆఫ్రికా దక్షిణ ప్రాంతానికి తుఫానుల అగాధం Cape of Storms అని పేరు పెట్టాడు.

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

→ తుఫానుల అగాధం భారతదేశంలో ఓ సముద్ర మార్గమును కనుగొనుటలో ప్రోత్సాహకరంగా ఉండాలని భావించి దీనికి కేప్ ఆఫ్ గుడ్ హోప్ అని రెండవ బార్తోలోమ్యూ దీనికి పేరు పెట్టాడు.

→ కొలంబస్ భారతదేశానికి సముద్ర మార్గమును కనుగొనుటకు బయలుదేరి అట్లాంటిక్ మహా సముద్రంలో తన దిగ్విజయ యాత్ర చేయుచున్నాడు. ఈ దీవులకు West Indies అని పేరు పెట్టాడు.

→ ఈ వాస్కోడగామా భారతదేశంలో సముద్ర మార్గమును కనుగొనుటకు బయలుదేరి కేప్ ఆఫ్ గుడ్ హోప్ చేరుకున్నాడు.

→ కేప్ ఆఫ్ గుడ్ హోప్ వద్ద వాస్కోడగామా అబ్దుల్ మనిచ్ అనే వర్తకుడిని కలిసి అతని సహాయంతో 1498 May నెలలో కాలికట్ (ప్రస్తుతం-కోజికోడ్) చేరుకున్నాడు.

→ ఇతను కాలికట్ చేరినప్పుడు ఇతనితో పాటు మూడు నౌకలు 118 నావికులు ఉన్నారు.

→ కాలికట్ రాజు జామెరిన్ వాస్కోడగామాకు స్వాగతం పలికి అతనికి కావలసిన వస్తువులను కొనిపించి తిరిగి యూరప్‌కు పంపాడు.

→ యూరోపులో ఈ వస్తువులను అమ్మిన తర్వాత వాస్కోడగామాకు అన పెట్టబడిపై 60 రెట్లు లాభం వచ్చినది.

→ ఇవన్నీ వాస్కోడగామా 1502లో భారతదేశానికి వచ్చాడు.

పోర్చుగీసువారు: ప్రధాన కేంద్రము – గోవా

– పోర్చుగీసు యొక్క మొట్టమొదటి గవర్నర్ – ఫ్రాన్సిస్ - డి- అల్మేడా. ఇతను నీలినీటి విధానం (Blue Water Policy) ను ప్రవేశపెట్టాడు.

– ఈ విధానం ప్రకారము పోర్చుగీసువారు భారతదేశం యొక్క అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా అరేబియా సముద్ర వర్తకంపై ఆధిపత్యం సాధించుటకు ప్రయత్నించారు.

www.manabadi.com

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

- పోర్చుగీసు గవర్నర్ అల్బుకెర్క్ నిలనిటి విధానాన్ని రద్దు చేసాడు. ఇతను 1510 లో బీజాపూర్ నుండి గోవాను స్వాధీనం చేసుకున్నాడు. (ఈ స్వాధీనాలలో అల్బుకెర్క్ కు సహకరించిన భారతీయ రాజు - శ్రీకృష్ణదేవరాయలు)

→ పోర్చుగీసు గవర్నర్ నినా-డ-కున్హా 1530 లో పోర్చుగీసు ప్రధాన కేంద్రాన్ని గోవా నుండి మార్చాడు.

→ కున్హా 1534 లో గుజరాత్ నుంచి బస్సైన్ ను స్వాధీనం చేసుకున్నాడు. గుజరాత్ పాలకుడు బహదూర్ షా మరియు కున్హా కు మధ్య డయ్యూ ప్రాంతం స్వాధీనమునకు సంబంధించి వివాదం ఏర్పడినది.

- దీని కారణముగా కున్హా బహదూర్ షాను అరేబియా సముద్రంలో ముంచి చంపాడు.

→ 1661 లో పోర్చుగీసు యువరాణి కాథరిన్ బ్రిగాంజా మరియు బ్రిటిష్ యువరాజు చార్లెస్ మధ్య వివాహం జరిగింది. ఈ సందర్భంగా పోర్చుగీసు వారు సెయింట్ డేవిడ్ కోట బొంబాయి ను కట్నంగా చార్లెస్ కు ఇచ్చింది.

బ్రిటిష్ వారు: (ప్రధానకేంద్రము - మద్రాస్ 1700 → షార్ట్ విలియమ్స్ (కలకత్తా) (రాజధాని)-1858 వరకు) 1911 → ఢిల్లీ → 1921 స్కాట్ ఢిల్లీ.

→ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ 1599 లో (లండన్) ను Merchant Adventurers అనే సంస్థ స్థాపించింది.

→ కాని బ్రిటిష్ రాణి 1వ ఎలిజబెత్ ఈ కంపెనీకి తన అంగీకారమును 1600 - Dec-31 వ తేదీన తెలియజేసింది.

→ 1608 — హాకిన్స్ ఈస్ట్ ఇండియా కంపెనీ రాయబారిగా జహంగీర్ ఆస్థానాన్ని సందర్శించి సూరత్ లో ఒక స్థావరమును నిర్మించుటకొరకై అనుమతిని పొందాడు.

1615 — బ్రిటిష్ రాజు 1వ జేమ్స్ తన రాయబారిగా సర్ థామస్ రోను జహంగీర్ ఆస్థానానికి పంపాడు. భారతదేశంలో మిగతా సామ్రాజ్యాలు ఎక్కడైనాసరే వర్తకం చేసు స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవడానికి జహంగీర్ నుంచి అనుమతిని పొందాడు.

www.manabadi.com

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

1639- చంద్రగిరి పాలకుడు- 3వ వేంకటపతి రాయలు మదరాసు పట్టణాన్ని -
బ్రిటిష్ అధికారి అయిన ఫ్రాన్సిస్ డేకు ఇచ్చాడు. (దీనిలో మధ్యవర్తిత్వం చేసినది
దామెర్ల సోదరులు వెంకటాద్రి, అయ్యప్ప. వీరి తండ్రి పేరు - చెన్నప్ప). వ

~~1639~~ - మద్రాసులో నిర్మించిన కోటను సెంట్ జార్జి అంటారు.

1668 – బ్రిటిష్ రాజు 2వ చార్లెస్ సెయింట్ డేవిడ్ దీవి బొంబాయిని 10 పౌండ్ల లీజుకు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీకి ఇచ్చివేసాడు.

1698 - బెంగాల్ జమిందార్ మిల్లత్ కాలికతా, సుతనాటి, గోవిందాపూర్ గ్రామాలను బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇచ్చాడు. ఈ మూడు గ్రామాలను కలిపి కలకత్తా అంటారు. ఇక్కడ నిర్మించిన కోటను ఫోర్ట్ విలియమ్స్ అంటారు.

1717 :— మొగలు చక్రవర్తి ఫారూఖ్ సియార్ బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీకి బంగారుఫర్మాను లేదా, ఫ్రీ దస్తక్ లను ఇచ్చాడు. ఫోర్ట్ విలియమ్ అధ్యక్షుడు జాన్‌సుర్మాన్, వైద్యుడు విలియం హామిల్టన్, అధికారి స్టీఫెన్‌సన్ 1715లో ఫారూఖ్ సియార్ ఆస్థానాన్ని సందర్శించారు. అప్పుడు ఫారూఖ్ సియార్ ఒక బాధాకరమైన వ్యాధితో బాధపడు - తుండేవాడు.

వైద్యుడు హామిల్టన్ ఫారూఖ్ సియార్ యొక్క బాధాకరమైన రోగమును నయం చేసాడు. దీనితో సంతోషపడ్డ ఫారూఖ్ 1717 బ్రిటిష్‌కు బంగారు ఫర్మాన్‌ను ఇచ్చాడు.
- దీని ప్రకారము బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ సం॥నికి 3 వేల రూపాయలు చెల్లించి బెంగాల్, గుజరాత్, దక్కన్ (హైదరాబాద్) లలో ఎటువంటి సుంకములు చెల్లించకుండా యధేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చు.

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

- బ్రిటిష్ స్థావరాలు

1) సూరత్ - 1608

2) మచిలీపట్నం - 1611 (దక్షిణ భారతదేశంలో బ్రిట్షీష్ వారి యొక్క మొట్టమొదటి స్థావరం)

3) సూరత్ - 1611 1613

4) పులికాట్ - 1621

5) బాంబాయి - 1633 (ఆంధ్ర భూతదేశంలో బ్రిట్షీష్ వారి మొట్టమొదటి స్థావరం)
బొంబాయి - 1636

6) మదాసు - 1639-1640

7) హుగ్లీ - 1651

8) సుతనాటి - 1691 (దీనిని సూబా-బార్లో అనవ్యక్తి నిర్మించాడు). దీని చుట్టూ నిర్మించబడిన కోటనే ఫోర్ట్ విలియమ్స్ అంటారు.

డచ్ (నెదర్లాండ్స్) / హాలెండ్ (ప్రధాన కేంద్రము - నాగపట్టణం. (మొదట్లో 1690 వరకు డచ్ ప్రధాన కేంద్రము పులికాట్)

స్థావరాలు
1) మచిలీపట్నం - 1605
2) పులికాట్ - 1610
3) సూరత్ - 1616
4 కరైకల్ - 1645 (తమిళనాడులో)
5) చిన్సూరా - 1653

→ 1623లో డచ్ అంబోయినా (Amboyna) (ఇండోనేషియాలో ఉంది) యుద్ధంలో బ్రిట్షీ వారిని ఓడించింది.

→ 1759 లో. చిన్సూరా లేదా చేదరా యుద్ధంలో బ్రిటిష్ గవర్నర్ రాబర్ట్ క్లైవ్ డచ్ వారిని ఓడించాడు. ఈ యుద్ధం అనంతరం డచ్ వారు భారతదేశం వదిలి ఇండోనేషియాకు వెళ్ళిపోయారు.

→ 1602లో డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీని స్థాపించబడింది. దీని అసలు పేరు - VOC.
(Vereinidge ostindische companie)

www.manabadi.com

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

డేనిష్ వారు : (డెన్మార్క్) ప్రధాన కేంద్రము - సేరంపూర్ (West Bengal)

డేన్స్ యొక్క ఇతర స్థావరము - (టాంకోబార్ - (తమిళనాడు)

→ డేన్స్ భూతదేశంలో ఉంటూ ప్రధానంగా చైనాతో వర్తకం చేసేవారు.

- భూతదేశంలో క్రైస్తవ మిషనరీ కార్యకలాపాలను పాల్గొనేవారు.

- 1845లో బ్రిటిష్ గవర్నర్ జనరల్ 1వ మార్క్విస్ డేన్స్ స్థావరాలైన సేరంపూర్, టాంకోబార్ లను 120 లక్షల రూపాయలకు కొనుగోలు చేసాడు. దీనితో డేన్స్ వారు భూతదేశం వదిలి వెళ్ళిపోయారు.

→ డేన్స్ ఈస్టిండియా కంపెనీ - 1616లో స్థాపించబడినది

ఫ్రెంచి వారు : ప్రధాన కేంద్రము - పాండిచ్చేరి.

→ ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీని 1664లో ఫ్రెంచి 14వ లూయీ కాలంలో అతని ప్రధాన మంత్రి కోల్‌బర్ట్ స్థాపించాడు.

- దీని అసలు పేరు: 'Compaignie Des Indies orientales'.

1668 - ఫ్రెంచి వారి మొట్టమొదటి స్థావరం సూరత్ వద్ద ఫ్రాన్సిస్ కారన్ నిర్మించాడు

1669 - ఫ్రెంచి వారి రెండవ స్థావరం మచిలీపట్నం వద్ద మాకరా నిర్మించాడు.

1673 - ఫ్రాంచ్ పాలకుడు షేర్‌ఖాన్ లోడి వాలికొండపురము ను ఫ్రెంచి అధికారులైన బెల్లాంబరే-డి-బెల్పినే, ఫ్రాన్సిస్ ఫ్రాంకోయిస్ మార్టినే లు ఇచ్చాడు.

→ ఫ్రెంచి మొట్టమొదటి గవర్నర్ అయిన ఫ్రాంకోయిస్ మార్టినే వాలికొండపురమును పాండిచ్చేరిగా అభివృద్ధి చేసాడు.

1721 - ఫ్రెంచి మారిషస్ ను కొనుగోలు చేసినది.

1725 - ఫ్రెంచి యానాం, మాహే, కారికల్ ప్రాంతాలను పొందినది.

1739 - కారికల్ ను ఫ్రెంచి కంపెనీ పొందినది.

1760 - 'వందవాసి' యుద్ధంలో (కర్ణాటక) బ్రిటిష్ జనరల్ అయ్యర్‌కూట్ ఫ్రెంచి జనరల్ కౌంట్-డి-లాలీని ఓడించారు. ఈ యుద్ధంతో ఫ్రెంచి భూతదేశంలో గొప్ప ఆధిపత్యము కోల్పోయినది. కేవలం పాండిచ్చేరిని మాత్రమే పరిపాలిస్తుంది.

www.manabadi.com

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com